టేబుల్ టెన్నిస్ పోటీలకు విద్యార్థుల ఎంపిక

రాష్ట్రస్థాయి టేబుల్ టెన్నిస్ పోటీలకు ఎంపికైన కూచన్‌పల్లి విద్యార్థులు

మెదక్ మున్సిపాలిటీ, నవంబర్ 1: టేబుల్ టెన్నిస్ రాష్ట్రస్థాయి పోటీలకు హవేళీ ఘనపూర్ మండలం కూచన్‌పల్లి జడ్పీహెచ్ఎస్ విద్యార్థులు ఎంపికయ్యారు. శుక్రవారం ఉమ్మడి జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో మెదక్‌లోని గుల్షన్‌క్లబ్‌లో పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట జిల్లాల నుంచి 30 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. ప్రతిభ కనబర్చిన 8 మంది క్రీడాకారులను రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక చేసినట్లు ఆ అసోసియేషన్ కార్యదర్శి డాక్టర్ ప్రభు తెలిపారు. ఈనెల 2వ తేదీ నుంచి మూడు రోజుల పాటు భద్రాద్రి కొత్తగూడెంలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారన్నారు. ఎంపికల్లో పీడీలు మధుసూదన్, వినోద్‌కుమార్, హరీశ్, లక్ష్మణ్ పాల్గొన్నారు.

చదువుతో పాటు ఆన్‌జాబ్ శిక్షణ అవసరం

ఒకేషనల్ విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ప్రిన్సిపాల్ హిమజ్యోతి

రామాయంపేట, నవంబర్ 1: ప్రతి విద్యార్థికి చదువుతో పాటు ఆన్ జాబ్ శిక్షణ అవసరమని రామాయంపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ హిమజ్యోతి అన్నారు. శుక్రవారం రామాయంపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల ఒకేషనల్ ట్రైనింగ్ విద్యార్థులకు ఆన్‌జాబ్‌పై అవగాహన కల్పించారు. రెండు నెలల పాటు ఓరియంటేషన్ శిక్షణ ఉంటుందన్నారు. ఈ కాలంలో ప్రతి విద్యార్థి తమ ఆన్ జాబ్‌పై పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. కార్యక్రమంలో ఒకేషనల్ అధ్యాపకులు జంగం బాలప్రకాశ్, శ్రీనివాస్, శ్రీనివాస్‌చారి, నర్సింహులు గౌడ్, అశోక్ గౌడ్, శ్రీదేవి ఉన్నారు.

లంచగొండితనంపై విద్యార్థులకు అవగాహన

విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న బ్యాంకు మేనేజర్ మురళీకృష్ణ

నిజాంపేట, నవంబర్ 1: మండలంలోని రాంపూర్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు లంచగొండితనంపై ఏపీజీవీబీ నిజాంపేట అధికారులు శుక్రవారం అవగాహన కల్పించారు. కేంద్ర ప్రభుత్వ విజిలెన్స్ అవగాహన వారోత్సవాల్లో భాగంగా లంచగొండితనంపై విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖనం, ఉపన్యాస పోటీలు నిర్వహించినట్లు బ్యాంకు మేనేజర్ మురళీకృష్ణ తెలిపారు. కార్యక్రమంలో హెచ్ఎం పద్మారెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నిజాంపేటలో షార్ట్‌ఫిల్మ్ చిత్రీకరణ

నిజాంపేట, నవంబర్ 1: నిజాంపేటలో గల్లీ గ్యాంగ్ పేరిట చిత్ర యూనిట్ సభ్యుడు శివ షార్ట్‌ఫిల్మ్‌ను చిత్రీకరించారు. గ్రామీణ వాతావరణంలో వ్యక్తుల వైఖరి, కుటుంబ విషయాలపై సన్నివేశాలను చిత్రీకరించారు. యాక్టర్ రిత్విక, యూనిట్ సభ్యులు శ్రీకాంత్, శ్రీధర్, దేవదాసు, చంద్రయ్య, దినేశ్, రమేశ్, నవీన్ తదితరులు ఉన్నారు.

ఆరోగ్య కేంద్రం కోసం భవనం పరిశీలన

ఎల్లుపేటలో భవనాన్ని పరిశీలిస్తున్న అధికారులు

టేక్మాల్, నవంబర్ 1: సొంత భవనం పూర్తయ్యే వరకు దవాఖాన కొనసాగించడానికి అద్దె భవనాన్ని పరిశీలించినట్లు జిల్లా వైద్యాధికారి శ్రీరామ్ తెలిపారు. టేక్మాల్ మండలంలోని ఎల్లుపేటకు కొత్తగా పీహెచ్‌సీని ప్రభుత్వం మంజూరుచేసింది. భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. భవనం లేకపోవడంతో దవాఖాన ప్రారంభం కాలేదు. వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ సూచన మేరకు అద్దె భవనాన్ని పరిశీలించారు. ఆయన వెంట డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌వో నవీన్, మండల ఆరోగ్య విస్తరణ అధికారి సుగుణాకర్, వైద్య సిబ్బంది లావణ్య, కృష్ణవేణి ఉన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

రామాయంపేట, నవంబర్ 1: మండలం కాట్రియాల గ్రామానికి చెందిన కుమ్మరి పెంటవ్వ అనారోగ్యంతో మృతి చెందింది. విషయం తెలుసుకున్న మెదక్ నియోజకవర్గ ఇన్‌చార్జి కంఠారెడ్డి తిరుపతిరెడ్డి బాధిత కుటుంబానికి రూ.5 వేల ఆర్థిక సాయం అందజేశారు.

భక్తి ప్రపత్తులతో లక్ష్మీదేవి పూజలు

మెదక్‌లో పూజలు చేస్తున్న మహిళలు, చిన్నారి

బొమ్మల కొలువులో చిన్నారి పూజలు

వెల్దుర్తి: మన్నెవారి జలాల్‌పూర్ గ్రామంలో నరకాసుర దహనం చేస్తున్న గ్రామస్తులు

రామాయంపేట: వ్యాపార సముదాయాల్లోలో పటాకులు కాలుస్తున్న ప్రజలు

మెదక్ పట్టణంలో సంబురాల్లో కుటుంబీకులు

హారతులతో చిన్నారులు, మహిళలు

- ఆనందోత్సవాలతో దివ్వెన్నెల దీపావళి
- జిల్లాలో అంబరాన్నంటిన సంబురాలు
- దీపకాంతులతో కళ కళ లాడిన గృహాలు
- పటాకుల మోతతో మార్మోగిన వీధులు

మెదక్ మున్సిపాలిటీ/రామాయంపేట/ చిన్నశంకరంపేట/ పెద్దశంకరంపేట/ వెల్దుర్తి/ చిలిపిచెడ్, నవంబర్ 1: దీపం జ్యోతి పరబ్రహ్మం.. అజ్ఞానాంధకారం నుంచి జ్ఞాన మార్గంలోకి, చీకటి నుంచి వెలుగుకు దారి చూపే దివ్య వెలుగుల పండుగే దీపావళి. ఆకాశాన్నంటిన తారాజువ్వలు.. చీకట్లను తరిమిన కాకరపూలు.. వెలుగులు నింపిన చిచ్చుబుడ్లు ఇలా పటాకులు విరజిమ్మిన వెలుగులు గగన విహారం చేశాయి. దీపారాధనలు, లక్ష్మీ పూజలు, పవిత్ర స్నానాలు, వ్రతాలు, నోములు విశేష పూజలు, అర్చనలు భక్తిభావాన్ని చాటాయి. గురువారం జిల్లా వ్యాప్తంగా ప్రజలు ఆనందోత్సవాల మధ్య దీపావళి పండుగను ఘనంగా జరుపుకొన్నారు. కొన్ని ప్రాంతాల్లో నరకాసుర దహనం చేశారు.

రామాయంపేటలోని కేసీఆర్ కాలనీలో

పెద్దశంకరంపేట: పటాకులు కాలుస్తున్న చిన్నారులు

చిన్నశంకరంపేట పటాకులు కాలుస్తున్న కుటుంబీకులు

చిలిపిచెడ్: పటాకులు కాల్చుతున్న చిన్నరులు

పకడ్బందీగా సమగ్ర సర్వే చేపట్టాలి

- కలెక్టర్ రాహుల్ రాజ్
- కలెక్టరేట్ నుంచి ఆర్డీవోలు, తహసీల్దార్లు, ఎంపీడీవోలతో టెలీ కాన్ఫరెన్స్

మెదక్, నవంబర్ 1 (నమస్తే తెలంగాణ): సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే, సామాజిక, ఆర్థిక, రాజకీయ, కుల సర్వేపై అధికారులు సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని కలెక్టర్ రాహుల్ రాజ్ పేర్కొన్నారు. శుక్రవారం కలెక్టరేట్ కార్యాలయం నుంచి ఆర్డీవోలు, తహసీల్దార్లు, ఎంపీడీవోలతో సామాజిక, ఆర్థిక, సర్వే మార్గదర్శకాలపై టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ఈ నెల 6 నుంచి 18 వరకు సర్వే నిర్వహించనున్నట్లు తెలిపారు. ఎన్యుమరేషన్ బ్లాకులు సూపర్‌వైజర్స్ కరెక్ట్‌గా నియమించుకోవాలని, 10 శాతం రిజర్వ్ స్టాప్ అందుబాటులో ఉంచుకోవాలన్నారు. ప్రతి కుటుంబం జాబితాను క్రమపద్ధతిలో తయారు చేయాల్సి ఉంటుందన్నారు. 2011 జనాభా లెక్కల ప్రకారం జిల్లాలో 1.68 లక్షల కుటుంబాలున్నాయని, 1600 మంది ఎన్యూమరేటర్లతో సర్వే నిర్వహించనున్నట్లు తెలిపారు. సర్వేలో సూపర్‌వైజర్లు పది శాతం ర్యాండమ్‌గా డేటా తనిఖీ చేయాలన్నారు. టెలీ కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ నగేశ్, మెదక్ ఆర్డీవో రమాదేవి, తూప్రాన్ ఆర్డీవో జై చంద్రారెడ్డి, నర్సాపూర్ ఆర్డీవో మహిపాల్ రెడ్డి, తహసీల్దార్లు, ఎంపీడీవోలు పాల్గొన్నారు.

పారదర్శకంగా హౌస్ లిస్టింగ్ ప్రక్రియ నిర్వహించాలి

హౌస్ లిస్టింగ్ ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించాలని, ఈ లిస్ట్ నమోదు చేసిన వెంటనే ఇంటికి స్టిక్కర్ అతికించాలని కలెక్టర్ రాహుల్‌రాజ్ సూచించారు. శుక్రవారం సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే ప్రక్రియలో భాగంగా హవేళీఘనపూర్ వార్డు నెంబర్ ఒకటిలో సమగ్ర కుటుంబ సర్వే హౌస్ లిస్టింగ్ ప్రక్రియను కలెక్టర్ పరిశీలించారు. ముందుగా క్షేత్రస్థాయిలో గృహ యజమానులతో మాట్లాడుతూ ఇంట్లో ఎంతమంది ఉంటున్నారు. ఒకే ఇంట్లో ఉంటూ వేర్వేరుగా వంట చేసుకుంటున్నారా, వీటన్నింటిని అడిగి తెలుసుకున్నారు. ఒకే ఇంట్లో ఉంటూ వేర్వేరుగా వంట చేసుకునే వారికి సపరేట్‌గానే సర్వే నిర్వహించాలన్నారు. తహసీల్దార్ సింధు రేణుక, ఎంపీడీవో రామేశ్వర్ గౌడ్ పాల్గొన్నారు.

సమగ్ర కుటుంబ సర్వే ప్రక్రియను పరిశీలిస్తున్న కలెక్టర్ రాహుల్‌రాజ్

హవేళీఘనపూర్ వార్డు నెంబర్ ఒకటిలో సర్వే నిర్వహిస్తున్న కలెక్టర్, తదితరులు

వెల్దుర్తిలో..

వెల్దుర్తి, నవంబర్ 1: సమగ్ర సర్వే కోసం కుటుంబాల నిర్ధారణ స్టిక్కర్లను ఇంటింటికీ అతికిస్తున్నారు. మండల కేంద్రాలైన వెల్దుర్తి, మాసాయిపేటలతో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లో ఎంపిక చేసిన సిబ్బంది ఇంటింటికీ వెళ్లి స్టిక్కర్ వేసి కుటుంబ యజమాని పేర్లను నమోదు చేస్తున్నారు. ఈ కుటుంబ నిర్ధారణ ప్రకారం కుటుంబాలను గుర్తించి సర్వేలను నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు.

క్షేత్రస్థాయిలో ఇంటింటి సర్వే చేపట్టాలి: మెదక్ ఆర్డీవో

రామాయంపేట, నవంబర్ 1: రామాయంపేట పురపాలికలోని 11వ వార్డులో సమగ్ర ఇంటింటి సర్వేలో మెదక్ ఆర్డీవో రమాదేవి పాల్గొని సిబ్బందికి సూచనలు చేశారు. గృహాల జాబితాతో పాటు ఆధార్, రేషన్ కార్డు, భూమికి సంబంధించిన పట్టాదారు పాస్‌బుక్ వివరాలు సేకరించాలన్నారు. ఆమెతో తహసీల్దార్ రజినీకుమారి ఉన్నారు.

రామాయంపేటలో ఇంటింటి సర్వేలో పాల్గొన్న మెదక్ ఆర్డీవో రమాదేవి

వెల్దుర్తి: ఎలుకపల్లిలో కుటుంబ నిర్ధారణ స్టిక్కర్ వేస్తున్న సిబ్బంది

బగలాముఖి శక్తిపీఠంలో మహామంత్ర హవనం

అన్నదానం చేస్తున్న భక్తులు

శివ్వంపేట, నవంబర్ 1: శివ్వంపేటలోని బగలాముఖి శక్తిపీఠంలో అమావాస్య పర్వదినం సందర్భంగా శుక్రవారం బ్రహ్మశ్రీ శాస్త్రుల వెంకటేశ్వరశర్మ ఆధ్వర్యంలో మహా మంత్ర హవనం చేశారు. ఉప్పల్ నివాసి బోడ అశోక్‌కుమార్ – సులోచన, శివ్వంపేటకు చెందిన దడువాయి అశోక్– తులసమ్మ దంపతులు అన్నదానం చేశారు.

ఆటో బైక్ ఢీకొని వ్యక్తి మృతి

పీరయ్య (ఫైల్)

పెద్దశంకరంపేట, నవంబర్ 1: ఆటో బైక్ ఢీకొని వ్యక్తి మృతి చెందిన ఘటన పెద్దశంకరంపేటలోని తిరుమలాపురం శివారులోని 161వ జాతీయ రహదారి సర్వీస్ రోడ్డులో చోటుచేసుకున్నది. ఏఎస్ఐ విఠల్ కథనం ప్రకారం.. మండలంలోని గొట్టిముక్కుల గ్రామానికి చెందిన తలారీ పీరయ్య పని ముగించుకుని పెద్దశంకరంపేట అల్లాదుర్గం వైపు వెళ్తున్నాడు. ఎదురుగా వస్తున్న ఆటో ఢీకొనడంతో తీవ్ర గాయాలయ్యాయి. అతడిని ఉస్మానియా దవాఖానకు తరలిస్తుండగా మార్గమధ్యలో మృతిచెందాడు. మృతుడి భార్య సంతోషి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని ఏఎస్సై తెలిపారు.

ఇందిరాగాంధీకి ఘననివాళి

చిన్నశంకరంపేట, నవంబర్ 1: దివంగత ప్రధాని ఇందిరా గాంధీ వర్ధంతిని పురస్కరించుకుని శుక్రవారం చిన్నశంకరంపేటలోని బస్టాండు వద్ద మాజీ ఎమ్మెల్యే హన్మంతరావు, మాజీ సర్పంచ్ రాజిరెడ్డి, జీవన్, గంగానరేందర్ నివాళులర్పించారు.

పిడుగుపడి పాడి గేదె మృతి

చిన్నశంకరంపేట, నవంబర్ 1: మండలంలోని కుర్మపల్లిలో పిడుగు పడి మల్లేశానికి చెందిన పాడిగేదె శుక్రవారం మృతి చెందింది. దీని విలువ సుమారు రూ.70వేల వరకు ఉంటుందని, ప్రభుత్వం తనను ఆదుకోవాలని బాధితుడు కోరారు.

సర్కారు బడిని ఎంఈవో సందర్శన

అల్లాదుర్గం, నవంబర్ 1: మండలంలోని చేవెళ్ల ప్రాథమికోన్నత పాఠశాలను ఎంఈవో ధనుంజయ శుక్రవారం సందర్శించారు.

శివ్వంపేట ఎస్సై బదిలీ..

శివ్వంపేట, నవంబర్ 1: శివ్వంపేట ఎస్సై మహిపాల్‌రెడ్డి శుక్రవారం బదిలీ అయ్యారు. శివ్వంపేట నుంచి మెదక్ ఎస్సీ కార్యాలయానికి బదిలీ కాగా శివ్వంపేట ఇన్‌చార్జ్ ఎస్సైగా వెల్దుర్తి ఎస్సై రాజు బాధ్యతలు చేపట్టారు.

నవోదయకు 9వ తేదీ చివరి గడువు

వర్గల్, నవంబర్ 1: వర్గల్ నవోదయ విద్యాలయ సమితి విద్యాలయంలో 9వ, 11వ తరగతుల్లో 2025-26 విద్యా సంవత్సరానికి ఏర్పడిన ఖాళీల భర్తీకి దరఖాస్తులు చేసుకునే ఆసక్తిగల అభ్యర్థులకు ఈనెల 9వ తేదీని చివరి గడువుగా నిర్ణయించినట్లు నవోదయ విద్యాలయ ప్రిన్సిపాల్ రాజేందర్ ఒక ప్రకటనలో తెలిపారు. వివరాలకు WWW.nvodaya.gov.in వెబ్‌సైట్‌ను సంప్రదించాలని కోరారు.

జాతీయస్థాయి బిజినెస్ అనాలిస్ట్‌కు హర్షిత ఎంపిక

వర్గల్, నవంబర్ 1: వర్గల్ మండలం మహాత్మాజ్యోతి బాపూలే బాలికల గురుకుల కళాశాలకు చెందిన బీకాం ఫైనలియర్ చదువుతున్న విద్యార్థిని హర్షిత జాతీయస్థాయి బిజినెస్ అనాలిస్ట్‌కు ఎంపికయినట్లు కళాశాల ప్రిన్సిపాల్ భాస్కర్‌రావు తెలిపారు. ఈ మేరకు హర్యానా రాష్ట్రంలోని రణబీర్‌సింగ్ యూనివర్సిటీలో నిర్వహించిన ఎంపిక పరీక్షలో హర్షిత మెరుగైన ఫలితంతో ఈ అర్హత సాధించినట్లు తెలిపారు. హర్షిత విజయంలో కీలక పాత్ర పోషించిన ఎన్,ఎస్,ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ రాధారాణి సేవలు మరువలేనివని తెలిపారు.

పోలీసులకు ఆర్టికల్స్ కిట్ అందజేత

సిబ్బందికి ఆర్టికల్స్ కిట్ అందజేస్తున్న ఎస్పీ ఉదయ్‌కుమార్‌రెడ్డి

మెదక్ అర్బన్, నవంబర్1: పోలీసులు చలి, వాన, ఎండాకాల్లాలో విధులు నిర్వహించే పరిస్థితులు ఉంటాయని ఎస్పీ ఉదయ్‌కుమార్‌రెడ్డి అన్నారు. శుక్రవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా సిబ్బందికి ఆర్టికల్స్ కిట్ అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. పోలీసులకు ఏ ఆటంకాలు కలుగకుండా చూసుకోవాల్సిన బాధ్యత కూడా తమపై ఉంటుందని, అందుకు శీతాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని ఉలెన్ జాకెట్, ఉలెన్ బ్లాంకెట్స్, మస్కిటోనెట్, టీషర్ట్స్‌లను సిబ్బందికి అందజేశారు. కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ మహేందర్, సాయుధ దళ డీఎస్పీ రంగనాయక్, ఆర్ శైలేందర్ తదితరులు పాల్గొన్నారు.

టీటీడీ చైర్మన్‌కు మాజీ ఎమ్మెల్యే శుభాకాంక్షలు

నర్సాపూర్, నవంబర్ 1: టీటీడీ బోర్డు చైర్మన్‌గా ఎన్నికైన బీఆర్.నాయుడును నర్సాపూర్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి గురువారం గచ్చిబౌలిలోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

మూలమలుపులు.. మృత్యుకుహరాలు

చల్మెడ నుంచి నందగోకుల్ రోడ్డు

నిజాంపేట మండలం బచ్చరాజుపల్లె వెళ్లే రోడ్డు

నిజాంపేట మండలం రాంపూర్ వెళ్లే రోడ్డులో మూలమలుపు

సూచిక బోర్డులేని కాట్రియాల వెళ్లే రోడ్డు

- చెట్లపొదలతో రోజూ ప్రమాదాలే
- సూచిక బోర్డులు లేక ఇబ్బందులు

రామాయంపేట, నవంబర్ 1: బీఆర్ఎస్ ప్రభుత్వం వందల కోట్లతో మారుమూల గ్రామాలకు రోడ్లు వేసింది. ప్రస్తుత ప్రభుత్వం రోడ్ల స్థితిగతులను కూడా పట్టించుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. రోడ్లకు ఇరువైపులా ఏపుగా పెరుగుతున్న ముళ్ల పొదలు శుభ్రం చేయించడం లేదు. దీంతో రోజూ ఎక్కడో ఓ దగ్గర ప్రమాదాలు జరుగుతున్నాయి. నిజాంపేట మండలంలోని చల్మెడ కమాన్ నుంచి మొదలుకొని నందగోకుల్, నగరం, నస్కల్ నుంచి రాంపూర్ వరకు, రామాయంపేట మండలంలోని కాట్రియాల, లక్ష్మాపూర్, దంతెపల్లి, పర్వతాపూర్ తొనిగండ్ల తదితర గ్రామాల రోడ్ల దుస్థితి చాలా ఇబ్బందిగా ఉంది. మూల మలుపుల రోడ్ల వద్ద సూచిక బోర్డులు కూడా లేవు. గత ప్రభుత్వంలో సూచిక బోర్డులు ఏర్పాటు చేసినా.. వాటిని ప్రస్తుతం చెట్ల కొమ్మలు కప్పేయడంతో వాహనదారులకు అవి కనిపించడం లేదు. పెరిగిన చెట్ల కొమ్మలను గ్రామ పంచాయతీ సిబ్బంది, ఆర్అండ్‌బీ శాఖ అధికారులు వెంటవెంటనే నరికేయిస్తే వాహనదారులు, ప్రయాణికులకు ఇబ్బందులు కలుగవు.

ప్రమాదకరంగా లక్ష్మాపూర్ వెళ్లే రోడ్డు



దంతెపల్లి గిరిజన తండా రోడ్డు